ప్రతి అక్షరం ప్రజాహితం
RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 310 పేజీలు - 04 వెల - 05/- శనివారం 20 జూలై 2024

### వాసుదేవరెడ్డి పాత్రపై సిఐడి దర్యాప్తు..

# సంచలన విషయాలు వెలుగులోకి.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 19: గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ఏపీ సీఐడీ కూపీ లాగుతోంది. అక్రమాలు జరిగిన తీరుపై అధికారుల నుంచి వివరాలు సేకరిస్తోంది. విచారణలో భాగంగా మద్యం అక్రమాల్లో అప్పట్లో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్గా పని చేసిన వాసుదేవ రెడ్డి పాత్రపై సంచలన వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీతో పాటు, డిస్టిలరీల కమిషనర్గా జగన్ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించింది. ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమిషనర్ లకు ఫైళ్లు పంపకుండా నిర్ణయాలు తీసుకునేలా అధికారాలు ఇచ్చింది. ఉన్నతాధికారులను బదిలీ చేయించగలనంటూ వాసుదేవరెడ్డి బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. మద్యం కొనుగోళ్లలోనూ భారీగా అవకతవకలకు ఆయన తెరలేపారు. ఒకే రకమైన బ్రాండ్ మద్యాన్ని తెలంగాణ కంటే అధిక ధరకు కొనుగోలు చేసినట్టు విచారణలో సీఐడీ గుర్తించింది. వాసుదేవ రెడ్డి చేసిన అక్రమాలు అంచనాకు అందడం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు

మిగతా 2లో

# పేదవారి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి.!


-వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చర్చించిన ముఖ్యమంత్రి. 2లో



# భారీ వర్షాల వల్ల..ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి.

-రాష్ట్రంలో భారీ వర్షాలు వరదలపై అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.

**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 19:** భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై చంద్రబాబు నాయుడు సమీక్షించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులతో సీఎం రివ్యూ చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్?లో జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లో ఉన్న తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. ముందస్తు ప్రణాళికతో పని చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ ఏడాది లో ఇప్పటి వరకు సాదారణ వర్షపాతం 185 మిల్లీ మీటర్లకు గాను 244 మిల్లీ మీటర్లు నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని అన్నారు. 13 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీన పడ్డాయని, వీటిపై దృష్టి పెట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పని తీరు, సమర్థత బయటపడుతుందని వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్?గా పని చేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణ శాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను



నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందని మళ్లీ వాటిని యాక్టివేట్ చేయాలని సూచించారు.

# ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలి.!

-మాజీ సీఎం జగన్ డిమాండ్.



ఆంధ్ర ప్రగతి వినుకొండ జులై 19: వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. బుధవారం ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చారు.గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలతోపాటూ ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనాయకులతో కలిసి ధర్నా చేయనున్నట్లు తెలిపారు. వినుకొండలో దారుణ హత్యకు గురైన వైఎస్ఆర్సీపీ కార్యకర్త రషీద్ కుటుంబాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం హత్యకు గురైన రషీద్ పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బెంగళూరు పర్యటనలో ఉన్న వైఎస్ జగన్, విషయం తెలుసుకున్న తరువాత తాడేపల్లికి వచ్చారు. ఈరోజు మంగళగిరి నుంచి రోడ్డు మార్గం ద్వారా వినుకొండ చేరుకున్నారు. దారిపొడవునా వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, మాజీ మంత్రులు ఘన స్వాగతం పలికారు. అభిమానులకు కారులో నుంచి అభివాదం చేస్తూ పలకరించారు. వినుకొండ చేరుకున్న వెంటనే రహదారిపొడవునా కార్యకర్తలు వైఎస్ జగన్?ను చూసేందుకు ఉత్సాహం చూపించారు. ఆ తరువాత బాధితుని ఇంటికి చేరుకున్న జగన్ ముందుగా ప్రాణాలు కోల్పోయిన రషీద్ కు పుష్పాంజలి ఘటించారు.

మిగతా 2లో

# ప్రధానికి లేఖ రాసేముందు మీ అరాచకాలు గుర్తుకురాలేదా జగన్.?



2లో

-ప్రధానికి లేఖ రాసిన వైఎస్సార్సీపీ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి

-ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రధానికి లేఖ రాసేముందు ఇవన్నీ గుర్తుకురాలేదా ?

# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి.!

-వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటు.

-రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి.



2లో

# ప్రజలు ఛీకొట్టినా జగన్ రెడ్డికి సిగ్గురాలేదా.?

-రాబందుల కన్నా హీనంగా జగన్ గ్యాంగ్ తయారైంది.

-శవం ఎక్కడ దొరుకుతుందా అని వెతుకుతున్నట్లున్నారు.

-జగన్ రెడ్డి ఎన్ని డ్రామాలాడినా ప్రజలు నమ్మబోరు.

-గనులు, భూగర్భ %డ% ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.



# దేవాదాయ శాఖలో శాంతి లీలలు..!

-గత ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లా దేవాదాయ శాఖలో జరిగిన అవకతవకలపై అధికారుల దృష్టి.

-లీజుల కేటాయింపు, పాలకమండలి వ్యవహారాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని గుర్తింపు.

-అవకతవకలపై దేవాదాయ శాఖ కమిషనర్ కు జిల్లా శాఖ అధికారుల నివేదిక.

2లో



# పేదవారి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలి.!

## -సీఎం నారా చంద్రబాబు నాయుడు.

### -వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చర్చించిన ముఖ్యమంత్రి.




ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 19:
అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ - 2047 కోసం విజన్ డాక్యుమెంట్ పై నీతి ఆయోగ్ తో చంద్రబాబు చర్చించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు శుక్రవారం సమావేశమయ్యారు. వికసిత్ భారత్ -2047 కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047కు విజన్ డాక్యుమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ తో చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 కోసం విజన్ ప్రణాళికపై నీతి ఆయోగ్ సీఈవో, ప్రతినిధులు, నిపుణులతో సీఎం సమావేశం అయ్యారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్ తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ప్రభుత్వాలు విజన్ తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్ తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనతో, టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. అమరావతి, వైజాగ్ ఎఐ హబ్స్ గా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్దం చేయాలి. రాష్ట్రంలో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి.....రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబ స్థాయి వరకు ఒక యునిట్ గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్ కు సార్థకత చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి...వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు. కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్ లో ఉండాలన్నారు. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటి, ఐఐఎం, ఐ.ఎస్.బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సిఎం అన్నారు. రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్ పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి...దాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానికి లేఖ రాసేముందు మీ అరాచకాలు గుర్తుకురాలేదా జగన్.?

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి జూలై 19:
వైఎస్సార్సీపీ తమ ఐదేళ్ల పాలనలో సాగించిన అరాచకాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు సుమారు 200 మంది పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. అనంతపురం, ప్రకాశం, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన ముఖ్యమైన నాయకులు పార్టీలో చేరడం ఆహ్వానించదగిన పరిణామంగా పేర్కొన్నారు. ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకంతోనే ఎన్డీయేకి మూడోసారి విజయం ఇచ్చారని.. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం పార్టీకి ముఖ్యమని అన్నారు. సబ్ కా సాత్, సబ్ వికాస్ నినాదాన్ని కార్యాచరణలో పెడుతున్నామని చెప్పారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లూరులో బీజేపీ మహిళా నేతపై జరిగిన దాడి వంటి విషయాలు ప్రధానికి లేఖ రాసే ముందు వైఎస్సార్సీపీ నేతలకు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ పట్ల అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఎవరూ మరువలేనిదన్నారు. ప్రజాహిత పాలనను రాష్ట్రంలో చంద్రబాబు అందిస్తారని భావిస్తున్నామని పురందేశ్వరి అన్నారు. జగన్ పాలనలో జరిగిన దారుణాలపై వైఎస్సార్సీపీ ఎప్పుడూ స్పందించలేదని, ప్రధానికి లేఖ రాయడం కాదు.. రాసిన వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం సహకారం అందించిందనడానికి మెడ్ టెక్ ఓ ఉదాహరణగా పేర్కొన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్? షర్మిల పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరుగుతున్న దాడులు చాలా హేయమైనవిగా అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున-విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు.

# బాబాయ్ హత్యపై ప్రధానికి లేఖ రాయరా జగన్.?



ఆంధ్ర ప్రదేశ్ అమరావతి జూలై19:
ఏపీలో అధికార బదిలీ జరిగి నెల దాటేసింది. ఇటీవల కాలంలో తమ పార్టీకి చెందిన నేతలపై దాడులు జరుగుతున్నాయంటూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన ఉదంతాల సంగతి ఎలా ఉన్నా వినుకొండలో జరిగిన పాతకక్షలతో జరిగిన హత్యకు రాజకీయ రంగు పులమటం.. తాను ముఖ్యమంత్రిగా ఉన్న వేళలో వినుకొండలో పెరిగిన గ్యాంగ్ వార్ మీద కనీస చర్యలు తీసుకోని వైసీపీ అధినేత ఈ రోజున అందుకు భిన్నమైన వాదనను వినిపించటం గమనార్హం.

ఇదంతా పక్కన పెడదాం. నిజంగానే జగన్ చెప్పినట్లుగా తెలుగుదేశం మూకలు కలిసి తమ పార్టీకి చెందిన వ్యక్తిని హత్య చేశాడనే అనుకుందాం. హత్యకు గురైన రషీద్ నేర చరిత్ర ఏంటి? హత్య చేసిన జిలానీకి అతగాడికి ఉన్న వైరం ఏమిటి? ఇలాంటి విషయాల మీద కూడా జగన్ మాట్లాడాలి కదా? తమ కార్యకర్త హత్యకు గురయ్యారన్నంతనే బెంగళూరు నుంచి హుటాహుటిన విజయవాడకు వచ్చిన జగన్.. తర్వాతి రోజే వినుకొండకు వెళ్లి పరామర్శల ప్రోగ్రాం పెట్టుకోవటాన్ని తప్పు పట్టలేం. వ్యక్తి ఎలాంటి వాడైనా..తమ పార్టీకి పని చేసే వాడైనప్పుడు.. అతడ్ని హత్య చేసినప్పుడు.. వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ సిద్ధం కావటాన్ని తప్పు పట్టలేం.

కార్యకర్త హత్య విషయంలోనే ఇంత వేగంగా స్పందించిన జగన్.. తన సొంత బాబాయ్ ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు.. అంతే వేగంగా ఎందుకు స్పందించలేదు? తన ఇంటి మనిషి.. తన తండ్రికి స్వయాన సోదరుడైన బాబాయ్ ను అత్యంత కిరాతకంగా.. ఇంట్లోనే చంపేసిన ఉదంతంపై ఇదే జగన్ ఎంత వేగంగా రియాక్టు కావాలి? అందునా.. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రిగా తనకున్న విశేష అధికారాలతో నిందితుల్ని.. వారి కుట్రల్ని బట్టబయలు చేసి.. వారికి కఠిన శిక్షపడేలా చేయాలి కదా? కానీ.. అలాంటిదేమీ ఎందుకు జరగలేదు?

కార్యకర్తతో పోలిస్తే.. సొంత బాబాయ్ అంత తక్కువా? ఆయన మరణంపై జగన్ తీసుకున్న చర్యలేంటి? ఈ రోజున ఏపీలో హింస జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశారు. తప్పు లేదు. ఆ హక్కు ఒక రాజకీయ పార్టీ అధినేతగా జగన్ కు ఉంటుంది. దాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. కానీ.. ఇక్కడే మరో విషయాన్ని ప్రస్తావించాలి. తన సొంత బాబాయ్ వివేకానంద రెడ్డిని అత్యంత దారుణంగా.. కిరాతకంగా.. నానా హింసలు పెట్టి చంపేసిన ఉదంతంపై విచారణను వేగంగా జరిపించాలని కోరుతూ ప్రధానమంత్రి మోడీకి తాను ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్ల లో కానీ.. అధికారం చేజారిన తర్వాత కానీ ఎందుకు రాయట్లేదు?

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర బాధ్యతలు నెత్తి మీద ఉన్న వేళలో.. సొంతింటి వ్యవహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వకూడదని.. ప్రజల సమస్యల మీదనే ఎక్కువ ఫోకస్ చేయాలన్నది జగన్ ఆలోచనే అనుకుందాం. దాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తీరుబడిగా ఉన్న ఈ సమయంలో అయినా తన బాబాయ్ హత్య కేసు సంగతి త్వరగా తేల్చాలని ఎందుకు కోరటం లేదు? బాబాయ్ కంటే వినుకొండ రోడ్డు మీద పాత కక్షలతో హత్యకు గురైన పార్టీ కార్యకర్తే ఎక్కువా జగన్ కు? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. వివేకా హత్య అంశాన్ని ప్రధాని మోడీకి ఎప్పుడైనా లేఖ రాశారా? అంటూ ఏపీ హోం మంత్రి అనిత అడిగిన ప్రశ్నలోనూ అర్థముంది. వివేకా హత్య విషయంలో స్పందించేందుకు నానా తాత్సారం చేసే జగన్.. మిగిలిన విషయాల్లో మాత్రం జెట్ స్పీడ్ తో ఎందుకు రియాక్టు అవుతున్నట్లు? ఈ ప్రశ్నలకు జగన్ కాస్తంత క్లారిటీ ఇస్తే బాగుండు.

# వాసుదేవరెడ్డి పాత్రపై సిఐడి దర్యాప్తు..

# సంచలన విషయాలు వెలుగులోకి.!

(మొదటి పేజీ తరువాయి)

బినామీ పేర్లతో కొన్ని డిస్టిలరీ వ్యాపారాల్లోకి ఆయన చొరబడినట్లు సీఐడీ చెబుతోంది. తక్కువ రేటు బ్రాండ్లను జగన్ ప్రభుత్వం గణనీయంగా తగ్గించేసింది. 2014-2019 మధ్యలో తక్కువ రేటు ఉన్న మద్యం బ్రాండ్లు 32 అందుబాటులో ఉంటే.. వాటిని వైకాపా ప్రభుత్వం రెండుకి కుదించింది. వాటినే అధిక ధరలకు విక్రయించి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకుందని సీఐడీ అధికారులు ఆరోపించారు. కొన్ని ప్రీమియం బ్రాండ్ల తరహాలోనే పేర్లు పెట్టి.. మద్యం ఉత్పత్తి, విక్రయాలు చేసినట్లు గుర్తించారు.

జే బ్రాండ్ మద్యాన్నీ అధిక ధరలకు అమ్మి జగన్ ప్రభుత్వం సొమ్ము చేసుకునట్లు నిర్ధరించారు. సబ్ లీజుల పేరుతో 11 డిస్టిలరీలను జగన్ అనుచరులు హస్తగతం చేసుకున్నట్లు విచారణలో సీఐడీ గుర్తించింది. జే గ్యాంగ్ హస్తగతం చేసుకున్న డిస్టిలరీల నుంచే 65 శాతం మేర వాసుదేవరెడ్డి మద్యం కొనుగోళ్లు చేశారు. 2014-19 మధ్య కాలంలో ఉన్న టాప్ 5 బ్రాండ్ల మద్యాన్ని 2019 తర్వాత కొనడం ఆపివేశారు. అప్పుల చెల్లింపుల కోసం మద్యం ఆదాయాన్ని, ఏపీ స్టేట్ డెవలప్మెంట్ కార్పొరేషన్కు రూ.14,276 కోట్లు మళ్లించినట్టు గుర్తించారు.

# ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలి.!

## -మాజీ సీఎం జగన్ డిమాండ్.

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ జగన్ ను చూసిన వెంటనే రషీద్ కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. చెట్టంత కొడుకు ప్రాణాలు కోల్పోవడంతో కన్నీరుమున్నీరుగా విలిపించారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జగన్ పరామర్శించేందుకు రావడంతో రషీద్ కుటుంబ సభ్యులకు ధైర్యం, అండ లభించిందని భావించారు. పోలీసుల తీరుతో పాటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కూడా జగన్ కు వివరించారు. తన కొడుకును చంపిన వాళ్లను రోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తరువాత వైఎస్ జగన్ మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పనిచేయడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఏపీలో రాష్ట్రపతిపాలన పెట్టాలని డిమాండ్ చేశారు. 45 రోజుల్లో 300కి పైగా హత్యాయత్నాలు జరిగాయన్నారు. 560 ప్రైవేట్, 450 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. వెయ్యికిపైగా దౌర్జన్యాలు చేశారని వివరించారు. రాష్ట్రంలో ఆటవికపాలన సాగుతోందన్నారు.

ఇప్పటి వరకూ 35 రాజకీయ హత్యలు జరిగాయన్నారు. గత రెండు రోజుల క్రితం కూడా రషీద్ అనే కార్యకర్తను దారుణంగా హత్య చేశారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే తిరిగి బాధితులపైనే కేసులు బనాయిస్తున్నారన్నారు. రషీద్ హత్య వెనుక పోలీసుల వైఫల్యం ఉందన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ ప్రధాన మంత్రి మోదీకి లేఖ రాశారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ వేదికగా జూలై 24 బుధవారం ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తనతోపాటూ 10 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు.

# దేవాదాయ శాఖలో శాంతి లీలలు.!

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం జులై 19:
అనకాపల్లి మెయిన్ రోడ్డులో సిద్దేశ్వర స్వామి ఆలయం, చోడవరం విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరంలోని హార్డింగ్ రెస్ట్ హౌస్, పాయకరావుపేటలో పాండురంగ స్వామి ఆలయాలకు చెందిన దుకాణాలకు ఎటువంటి వేలం నిర్వహించకుండా నచ్చినవారికి కట్టబెట్టారు. సహాయ కమిషనర్గా ఉన్న శాంతి అప్పటి ఉప కమిషనర్ పుష్పవర్ధన్పై దురుసుగా ప్రవర్తించారు. అతడి మీద ఇసుక చల్లిన తీరు చర్చనీయాంశమైంది. లంకెలపాలెం వద్ద దేవాదాయ శాఖకు చెందిన స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తులకు అప్పగించేశారు. అంతేకాకుండా సదరు నిర్వాహకుడు ఆ తరువాత సింహాచలం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నియమితులయ్యారు. దేవాదాయశాఖ నిబంధనల ప్రకారం లీజుదారులు, ఆలయాల వద్ద వ్యాపారాలు చేసే వారిని పాలకమండలి సభ్యులుగా నియమించకూడదు. ఇందుకు విరుద్ధంగా అక్కడ జరిగింది. నగరంలోని పలు దేవాలయాలకున్న లీజు దుకాణదారుల మీద అనేక రకాలుగా ఒత్తిడి తీసుకొచ్చి పలు పనులు చేయించుకున్నారన్న విమర్శలున్నాయి.గతంలో అశీల్మెట్ట సంపత్ వినాయగర్ ఆలయం హుండీ ఆదాయం లెక్కింపులో ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజును నియమించడం వివాదాస్పదమైంది. అప్పటికే ఎర్నిమాంబ ఆలయం హుండీల లెక్కింపు వ్యవహారంలో ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దీంతో, లెక్కింపు ప్రక్రియలో ఆయన పాల్గొనకూడదనే ఆదేశాలు ఉన్నా వాటిని బేఖాతరు చేస్తూ అప్పటి సహాయ కమిషనర్గా ఉన్న శాంతి అతన్ని నియమించడం చర్చనీయాంశంగా మారింది. ఆ తరువాత జరిపిన విచారణలో ఇది నిజమని తేల్చారు.

# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి, జులై 19 :
వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టిడిపికి ఆపాదించడం సిగ్గుచేటు. ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదు.సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టిడిపిపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ ది.వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే.వైసీపీ హయాంలో హతుడు రషీద్ నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై నాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా? నాడు జగన్ చేసిన పాపానికి మూల్యం ఒక వ్యక్తి నిండు ప్రాణం. వైసీపీ హయాంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. నాడు ప్రతిపక్ష నేతల్ని బయట తిరగకుండా అడ్డుకున్న పిరికిపంద జగన్. గతంలో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బాధిత కుటుంబాలను ప్రతిపక్ష నేతలు పరామర్శించకుండా పోలీసులు అడ్డుపెట్టుకొని జగన్ నియంతృత్వ%శీ%గా వ్యవహరించారు. కానీ నేడు టిడిపి పాలనలో జగన్ స్వేచ్ఛగా తన పర్యటనలు తాను చేసుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి.జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి, లేదంటే ప్రజలే జగన్ ని శాశ్వతంగా రాజకీయాలు మానిపిస్తారు.

# ప్రజలు ఛీకొట్టినా జగన్ రెడ్డికి సిగ్గురాలేదా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 19:
గుంట నక్కల కంటే హీనంగా, రాబందుల కంటే రాక్షసంగా జగన్ రెడ్డి తయారయ్యాడు. శవం ఎక్కడ దొరుకుతుందా, ఎప్పుడు రాజకీయం చేసేద్దామా అనే ఆలోచనే తప్ప ఏ రోజూ ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. వ్యక్తిగత కక్షలతో జరిగిన రౌడీ హత్యను కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుచేటు. గత ఐదేళ్లు పల్నాడులో ఎంతటి భయానక పరిస్థితులు సృష్టించారో ప్రజలందరికీ తెలుసు. అందుకే పల్నాడు ప్రాంతంలో జగన్ రెడ్డి పార్టీని ప్రజలు ఛీత్కరించుకున్నారు. ఎన్నికల తర్వాత కూడా రాజకీయ రాక్షసత్వం చాటుకుంటూనే ఉన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థల్ని చక్కబెట్టే ప్రయత్నంలో ఉన్న ప్రభుత్వంపై అభాండాలు వేయడం తప్ప జగన్ రెడ్డికి మరో పని లేకుండా పోయింది. పాతకక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేస్తూ.. పల్నాడులో అల్లర్లు సృష్టించే ప్రయత్నంలో భాగంగానే వినుకొండకు జగన్ రెడ్డి వెళ్లారు. ఐదేళ్లు కనీసం ప్రజల్లోకి రాని వ్యక్తి ఈ రోజు శవం కనిపించగానే వాలిపోవడం జగన్ పైశాచికత్వానికి నిదర్శనం.ఇదే పల్నాడులో మా బీసీ బిడ్డ తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నడి రోడ్డుపై పీక కోసి చంపారు. కంచర్ల జల్లయ్యను రాళ్లతో కొట్టి చంపేశారు. వందలాది మందిని హతమార్చారు. చివరికి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, బొండా ఉమా, హైకోర్టు లాయర్ పారా కిశోర్పై హత్యాయత్నం చేశారు. అప్పుడు కనీసం స్పందించని జగన్ రెడ్డి.. ఇప్పుడు రాజకీయం కోసం రావడానికి సిగ్గుపడాలి. తండ్రి శవాన్నిపట్టుకుని పార్టీ పెట్టాడు. బాబాయి శవాన్ని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి అయ్యాడు. కోడికత్తి డ్రామాలాడాడు. ఇప్పుడు పాత కక్షలతో జరిగిన రౌడీ హత్యను మా ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఎన్ని డ్రామాలాడినా.. ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. నీ డ్రామాలు, నాటకాలను నమ్మేసేందుకు ప్రజలు పిచ్చివారు కాదని గుర్తుంచుకోవాలి.

# రైతులకు వెంటనే పెట్టుబడి సహాయంగా రూ.20 వేలు ఇవ్వాలి.

-ప్రభుత్వానికి రైతు సంఘం విన్నపం.

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు రైతులకు ఇచ్చిన హామీ అమలులో భాగంగా, తక్షణమే పెట్టుబడి సహాయం కోసం ప్రతి రైతుకు రూ. 20 వేలు వెంటనే అకౌంట్లో జమ చేయాలని రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి టి .రామచంద్రుడు పేర్కొన్నారు. శుక్రవారం గాజులపల్లె గ్రామ సచివాలయ 2లో అధికారులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి టి .రామచంద్రుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సచివాలయం అధికారుల ద్వారా, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటూ రైతులు వినతిపత్రం సమర్పించారని తెలిపారు. వ్యవసాయ సీజన్ ముమ్మరంగా ప్రారంభమైనందువల్ల, రైతులు తమ పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుందని,2023 ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లాలో కరువు, తుఫాన్ వల్ల దెబ్బతిన్న




అన్ని రకాల పంటలకు, ప్రత్యేకించి అరటి పండ్ల తోటలు పెట్టినష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారం ఇవ్వాలని కోరారు. అలాగేతెలంగాణ ప్రభుత్వం మాదిరి మన రాష్ట్రంలో కూడా రైతులు, కౌలు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, కేరళ రాష్ట్రం తరహాలో రుణ విమోచన చట్టాన్ని తెచ్చి అప్పుల ఊబిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులను ఇచ్చి, వారికి కూడా రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా వర్తింపచేయాలని తద్వారా రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పడాలని కోరారు. ఉపాధి కూలీల పని దినాలు 200 రోజులకు పెంచాలని, కూలి 600 రూపాయలు ఇవ్వాలని, మన జిల్లాలో నాలుగు వారాల కూలీల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ఉపాధి కూలీల బిల్లులు తక్షణం విడుదల చేయాలని కోరారు, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే జీవో నంబర్ 22ను రద్దు చేసి రైతులందరికీ ఉచిత విద్యుత్తును అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతు సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల పల్లె గ్రామ రైతు సంఘం నాయకులు హిమామ్ హుస్సేన్, రాజా నాయక్, బాల మద్దిలేటి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఏడిఆర్ఎం తో అభివృద్ధి పనులపై చర్చించిన ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19: నంద్యాల రైల్వే స్టేషన్ కి విచ్చేసిన రైల్వే ఏడిఆర్ఎం సైమన్ తో నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధిపై పలు అంశాలు చర్చించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా 30 అడుగుల



రోడ్డును 40 అడుగులు చేయాలని ఏడిఆర్ఎం కు కోరడం జరిగిందని అలాగే రైల్వే స్టేషన్లో పార్కింగ్ , రైల్వే ట్రాక్ , మొదలగు సమస్యలను పరిష్కరించి నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అనంతరం రైల్వే ఏడిఆర్ఎం సైమన్ మాట్లాడుతూ నంద్యాల రైల్వే స్టేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామన్నారు. అలాగే రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృపాకర్, వాకా శివశంకర్ యాదవ్, అజ్మీర్ , నరహరి విశ్వనాథ్ రెడ్డి, దీపక్ , జార్జ్, జోసఫ్,శ్రీనివాస్ యాదవ్, నరసింహులు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల నియోజకవర్గ అభివృద్దే మనందరి లక్ష్యం

**పారదర్శకంగా పని చేసి ప్రజల సమస్యలు పరిష్కరిద్దాం**

**విశ్వనగర్ లో పర్యటించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19: నంద్యాల నియోజకవర్గ అభివృద్దే మనందరి లక్ష్యమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల 17 వ వార్డు విశ్వనగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు విశ్వనగర్



పర్యటనలో పలు సమస్యలు వాటర్ సమస్య , డ్రైనేజీ సమస్య , రోడ్డు సమస్య వారి దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాటిని అతి తొందరలో పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది . అనంతరం విశ్వనగర్ (శ్రీరామ్ టాకీస్ పక్క సందులో ) బ్రిడ్జిని నిర్మించాలని ప్రజల కోరగా ఆ విషయాన్ని సంబంధించిన అధికారులకు తెలియజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది . అలాగే ప్రజలకు ఏ సమస్య వచ్చిన తనను నేరుగా వచ్చి కార్యాలయం నందు కలవవచ్చున్నారు. అనంతరం విశ్వనగర్ టిడిపి ముఖ్య నాయకులతో విశ్వనగర్ అభివృద్ధి పై చర్చించడం జరిగింది . ఈ కార్యక్రమంలో 17వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రామ మద్దయ్య , మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్, చాంద్ రెబల్, ఖాజా హుస్సేన్ ,శ్రీను,హుస్సేన్ , కృష్ణ , సాయి, కిషోర్, రవి, ప్రభాస్ రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అనాది నుంచి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మం.

-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే

-రాంపురంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి ప్యాపిలి జులై 19:**

సృష్టి ఆరంభం నుండి ఏ ధర్మం ఆచరణలోకి వస్తుందో అదే సనాతన ధర్మమని, సమాజాన్ని అంతటినీ కలిపి ఉంచేదే ధర్మమని మన మహర్షులు ఆచరించి మనకు అందించిన ఈ ధర్మమే శ్రేష్ఠమైన దర్మమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. ప్యాపిలి మండలం, రాంపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న



ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు సనాతన ధర్మాన్ని గురించి వివరించారు. గత నాలుగు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ దేవి దయానంద్ సింగ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. గోపూజ మరియు కుంకుమార్చనలు అర్చకులు లింగేశ్వర, కంచి రాంప్రతాప్ భక్తులందరితో చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప మండలాధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, ఎస్.నాగిరెడ్డి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, మనోహర్, నరేశ్, ఓబుల రెడ్డి , శ్రీనివాసులు, రంగన్న రమేశ్, జయరంగయ్య, నాగభూషణంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ గ్రామాల నుండి కూడా పాల్గొన్నారు. భక్తులందరికీ మహా ప్రసాదం ఏర్పాటు చేశారు.

# గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాలి

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 19: మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని చెంచుగుడంలో అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు గుడిసెలలో వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గిరిజనలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సామేలు మాట్లాడుతూ...వర్షం కురిసినప్పుడు ఆ నీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో,



బురదమయంగా మారి గిరిజనలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి, చెంచు కాలనీ సందర్శించి, మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 19:**

రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20 నుంచి 30 తేదీ వరకు ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి హాస్టల్లో సందర్శనకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల హాస్టల్ల సమస్యల పరిష్కారం కొరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జులై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని 26 జిల్లాలలో హాస్టల్ విద్యార్థుల దగ్గర నుండి సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రభుత్వ హాస్టల్స్ మూతపడ్డాయని మూతబడిన హాస్టల్లో వెంటనే తెరవాలని డిమాండ్ చేశారు. చాలా హాస్టల్స్ శిథిలా వ్యవస్థలోకి చేరాయి వాటి మరమ్మతులు చేయాలని, పూర్తిగా పాడుబడిన హాస్టల్లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ చార్జీలు,



కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ, గురుకుల, కస్తూర్బా పాఠశాలలో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రంకు పెట్టలు ఇవ్వాలని అదేవిధంగా చాలా హాస్టళ్లలో విద్యార్థులకు కనీసం స్నానపు గదులుగాని, టాయిలెట్స్ కూడా లేకుండా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కింద ప్రభుత్వ హాస్టల్లో ప్రహరీ గోడలు మరమ్మతుల కోసం పనులు ప్రారంభించినప్పటికీ అవి పూర్తి కాకుండా మధ్యలోనే వదిలివేశారని తక్షణమే ఆ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో మెస్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందక ప్రభుత్వ హాస్టల్లో ఉంటున్న వార్డెన్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందాలంటే మెస్ బిల్లులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్లో సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సందర్శించి ఆగస్టు 6వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ప్రతి రైతు సి సి ఆర్ సి పత్రాలను తీసుకోవాలి.

-మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి

**ఆంధ్ర ప్రగతి మహానంది జులై19**: పొలాలు కౌలుకు తీసుకున్న ప్రతి రైతు సి సి ఆర్ సి పత్రాలను తీసుకోవాలని బి. నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో కౌలు రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. కౌలు రైతు బ్యాంకు నుండి రుణము పొందుటకు, పంట నష్టపరిహారము పొందుటకు, పంటల బీమా కొరకు మరియు కనీస మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వం వారు చేసే పంట కొనుగోళ్లకు ఈ పత్రం ఉపయోగపడుతుందన్నారు. భూయజమాని సాగుదారు హక్కు పత్రం పైన సంతకం పెట్టడం వలన, అతని భూహక్కులకు ఎటువంటి భంగం కలగదని, కౌలు తీసుకున్న రైతుకు పంటపైన మాత్రమే హక్కు ఉంటుందన్నారు. భూమిపైన ఎటువంటి హక్కు ఉండదని అన్నారు. కౌలు కార్డు ఆధారంగా, కౌలు రైతు పేరు మీదనే పంట నమోదు చేస్తామని, ఈ పంట సాగుదారు హక్కు పత్రము కాలపరిమితి 11 నెలలు ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు మీ గ్రామ రెవెన్యూ అధికారిని, గ్రామ వ్యవసాయ అధికారిని వెంటనే కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంజీవ రెడ్డి, విఎ ఎ విష్ణు వర్ధన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్ 19 బాల బాలికల చదరంగం పోటీలు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 19:
రామకృష్ణ పీజీ కాలేజీలో రెండు రోజులుగా జరిగినటువంటి యు 19 బాల బాలికల పోటీలు ముగిసాయని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ . జి. రామకృష్ణ రెడ్డి తెలిపారు. టోర్నమెంట్ మొదటి బాలురులు 4స్థానాలు,బాలికలు 4స్థానాలు, నేషనల్ కీ ఎంపికయారని టోర్నమెంట్ ఆర్గనైజర్ జి. రామసుబ్బారెడ్డి తెలిపారు.
డాక్టర్ . జి. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రిడ ఆడడం వలన మేధా శక్తి పెరుగుంతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డాక్టర్ . జి. రామకృష్ణారెడ్డి , డాక్టర్ . రాజశేఖర్ రెడ్డి, భారతీయ క్రీడా భారతి సెక్రటరీ సుధాకర్, లయన్స్ క్లబ్ సెక్రటరిసిరిగిరి రమేష్ , చీఫ్ ఆర్బీటర్ ఉదయ్ కుమార్ నాయుడు, అల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ గోవింద్ జేయర్, టోర్నమెంట్ డైరెక్టర్ సుజాత, అర్బీటర్లు ఇమమా, రావినాయక్ పాల్గొన్నారు.

### విజేతలు

**బాలురుల విభాగం**
1)కుశల్. (అనంతపూర్ )
2)ధ్రువీశ్ దొండపాటి (గుంటూరు )
3)మజ్జి రాంచరణ్ తేజ (ఈస్ట్ గోదావరి )
4)హర్షవర్ధన్ ఆచారి (నంద్యాల జిల్లా )

**బాలికల విభాగం**
1)సర్వాణి చిదేళ్ల (ఎన్టీఆర్ జిల్లా )
2)హిమాతేజేశ్విని (నెల్లూరు )
3)జి. శ్రీహ (అనంతపూర్ )
4)కావ్యశ్రీ (ఈస్ట్ గోదావరి )తెలిపారు.

# నందమూరి నగర్ లో ప్రజలు పడుచున్న కష్టాలను చూడండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19:
నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఐ నందమూరి నగర్ శాఖ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ ధనుంజయ్ నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి హుస్సేన్. రహిమాన్ నాయక్ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి నగర్ ఏర్పడి 40 సంవత్సరములు అయిన కూడా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు ఎన్ని ప్రభుత్వాలు మారినా మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు కౌన్సిలర్లు వచ్చిన ఇక్కడ మౌలిక వసతులు శూన్యం,1983లో నంద్యాల పట్టణంలోని పాతపట్నం దాదాపు 4 వార్డులలో నీ కొట్టాలు అగ్నికి ఆహుతి అయినప్పుడు అప్పటి టిడిపి ప్రభుత్వంలో ఫరూక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ ప్రాంత వాసులకు నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలో అప్పటి ముఖ్యమంత్రి అయినా స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు ఈ ప్రాంతానికి నామకరణం చేసి నివాసాలు ఏర్పాటు చేయడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు కొన్ని ఏరియాలలో తప్ప ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు,ఇప్పటికైనా మంత్రి అయిన



ఫారూఖ్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు.అదేవిధంగా మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతంలో నీ ప్రజల దగ్గర వివిధ రూపాల్లో పన్నులు వసూలు చేస్తారు కానీ ఈ ప్రాంతంలో ప్రజలు చిన్నపాటి వర్షానికే రహదారులలో కాళీ ప్లాట్లలో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెంది విషపురుగులతో బిక్కుబిక్కుమంటూ జీవనం చేస్తూ ఉంటే ఏమాత్రం ఈ ప్రాంతం పైన దృష్టి పెట్టకపోవడం దుర్మార్గమని అన్నారు వెంటనే మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా రహదారులలో కాళీ ప్లాట్లలో నిలచిన వర్షపు నీటిని తొలగించి దోమలు వృద్ధి చెందకుండా పాగింగ్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఈ ప్రాంత వాసులతో మున్సిపల్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపునిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమాల్సా ఫకీర్ సా రిమున్ హుస్సేన్ బి హసీనా పాహింస తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి మరోసారి శవ రాజకీయాలకు తెరలేపాడు.!

**-వ్యక్తిగత హత్యలను టీడీపీకి రుద్దుతున్నాడు. -జగన్ రెడ్డి రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్.**
**-టీడీపీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంది.**
**-జగన్ రెడ్డి ఆయన ఉనికిని కాపాడుకోవడానికే శవరాజకీయాలు చేస్తున్నాడు. -టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు.**

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూలై 19:
జగన్ రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికే శవ రాజకీయాలకు తెరలేపాడు.. బాధితుల పరామర్శకు వెళ్లి రాబంధుల్లా ప్రవర్తిస్తున్నారు. వ్యక్తుల మధ్య జరిగిన హ్యాతను టీడీపీకి రుద్దుతున్నారు. జగన్ రెడ్డి హత్యారాజకీయాలకు ఒక కేరాఫ్ అడ్రస్. వైసీపీ పాలనలోనే ముస్లింలపై హత్యలు ఎక్కువగా జరిగాయి. మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టినట్లుగా జగన్ రెడ్డి మాటలు ఉన్నాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.జగన్ రెడ్డి మరోసారి శవ రాజకీయాలు అంటే ఏంటో చూపించారు. గత 40 ఏళ్లలో ఏ రోజు కూడా టీడీపీ హత్యారాజకీయాలు చేయలేదు. జగన్ రెడ్డి బాధిత కుటుంబం వద్దకు వెళ్లింది పరామర్శకు కాదు రాజకీయం చేయడానికి. గవర్నర్ ప్రసంగం ఆపుతామని, ఢిల్లీలో ధర్నాలు చేస్తామనడం దేనికి సంకేతం? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి వైసీపీ నేతలు అబద్దాలు, అసత్యాలతో విషం చిమ్ముతున్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తెలుగుదేశానికి ముడిపెట్టడం దారుణం. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన కోరడం సిగ్గుచేటు. గిరిజన మహిళతో విజయసాయిరెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయడానికే




జగన్ రెడ్డి ఈ హత్యారాజకీయాలకు తెరతీశారు.
టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక టీటీడీలో సగం వాటాను తెలంగాణకు ఇచ్చారని, సుమారు 15 మంది కమ్మవారికి మంత్రి పదువులు ఇచ్చారని చెప్పడం, ఇంగ్లీసు మీడియం తీసి తెలుగు మీడియం పెట్టారని చెప్పడం ఎదోక రకంగా టీడీపీ పై అసత్యాలు అబద్దాలతో ఫేక్ ప్రచారమే లక్ష్యంగా పెట్టుకున్నారు వైసీపీ నేతలు. జగన్ రెడ్డి ఒక ఫేక్ పర్సన్ ... జగన్ రెడ్డి రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్. రసీద్ హత్యకు జిలాని కారణం... వారి మధ్య సంవత్సరం నుండే గొడవలు ఉన్నాయి. సంవత్సర క్రితం ఆరోజు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ల పంచాయతీ జరిగింది. ఆ పంచాయతీ తెగకపోవడంతో ఆకోపంలోనే ఈ హత్య జరింది. దీన్ని నేడు జగన్ రెడ్డి హత్యారాజకీయాలకు తెరతీశారు. ముస్లిం సోదరులకు టీడీపీ ఎప్పుడూ అండగానే ఉంది. వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై హత్యలు జరిగాయి. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారు. టీడీపీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంది. జగన్ రెడ్డి ఆయన ఉనికిని కాపాడుకోవడానికి శవరాజకీయాలు చేస్తున్నారు. ఎప్పుడూ కూడా టీడీపీ పార్టీ హత్యారాజకీయాలకు దూరంగా ఉంటుంది. టీడీపీ పార్టీ అలాంటి వారిని ఉపేక్షించదు.. హత్యారాజకీయాల్లో ఉంటే వారిపై కఠినంగా ఉంటాం. ఇప్పటికైన జగన్ రెడ్డి ఒక నిర్మాణాత్మకైన పాత్ర పోసించాలి. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయనకు సీఎం పదవిని ఇచ్చారు. ఆయనతోనే రాష్ట్ర పురోభివృద్ధి సాధ్యం.
హత్యతో సంబంధం ఉన్నవారు అందరూ జగన్ రెడ్డితో పోటోలు దిగారు. రాజకీయ నేతలతో పోటోలు దిగినంత మాత్రాన వారు కూడా దోషులు కారు. 36 రోజులకే తల్లికి వందనం అమలు చేయాలని మాట్లాడటం చాలా దారుణం. మేము చెప్పినట్లే ఒక్కోక్కటి అమలు చేస్తున్నాం.. తల్లికి వందనాన్ని కూడా అమలు చేస్తాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఒక్కసారే రూ. 1000 పెంచి పింఛన్ ఇచ్చారు. ఇకనైనా జగన్ రెడ్డి అసత్యాలను మానుకోని నిర్ణయాత్మకమైన రాజకీయం చేస్తే మేలు.

# గూడ్ షెడ్ కార్మికులను ఇబ్బందుల నుంచి కాపాడండి.

**-రైల్వే డిఆర్ఎమ్ కు సిఐటియు వినతి.**



ఆంధ్ర ప్రగతి అందాల జులై 19:
డోన్ నుంచి విజయవాడకు వెళ్లే ప్రధాన రైల్వే దారిలో నంద్యాల జంక్షన్ చాలా పెద్దది. ఇక్కడి నుంచి నిత్యం ఏదో ఒక గూడ్స్ వ్యాగిన్ వచ్చి బియ్యం. ఎరువులు లాంటి వాటిని దించుటకు అనువుగా ఉంది. అయితే ఇక్కడ దించే సందర్భంలో ప్లాట్ఫారం లేకపోవడం వలన గూడ్ షెడ్ ముఠా హమాలి వర్కర్స్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బల్బులు మోసే సందర్భంలో కింద పడడం గాయాలు కావడం చాలా మంది హాస్పిటల్ పాలు కావడం జరిగింది. ఇక్కడికి రావాలంటే లారీలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. లారీలు వచ్చేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గతంలో అనేక మార్లు జిఎం గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ సమస్య పరిష్కారం కోసం హామీని ఇవ్వడం జరిగింది. అయితే నేటి వరకు రోడ్డు సౌకర్యం గాని, ప్లాట్ ఫారం నిర్మాణం గాని జరగడం లేదు. కావున ఇక్కడ రైల్వే ప్లాట్ ఫారం నిర్మించి వ్యాగిన్ దించేందుకు అనువుగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని రైల్వే కోషన్ ముఠా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తోట.మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ లు పాల్గొని రైల్వే డి ఆర్ ఎం రామకృష్ణ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది.

# మస్జిద్ నూరుల్లా ఖాద్రిలో ఎన్ఎండి ఫిరోజ్ కి సన్మానం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 19:
నంద్యాల .. మస్జిద్ నూరుల్లా ఖాద్రీ లో జుమ్మా నమాజ్ తర్వాత నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కి సన్మానం చేయడం జరిగినది. గతంలో ఫిరోజ్ నాన్న ఫరూక్ కి ఎమ్మెల్యే సీటు వస్తే సహకరిస్తాం అని చెప్పడం ఎన్ఎండి ఫరూక్ కి టిడిపి పార్టీ తరఫునుంచి ఎమ్మెల్యే సీట్ రావడంతో నూరుల్లా ఖాద్రీ మసీదు పెద్దలు , ఇండియన్ యూనియన్ ముస్లిం లిగ్ పార్టీ నాయకులు ఫరూక్ కి సహకరించడం జరిగినది ఎన్ఎండి ఫరూక్ అల్లా దయవల్ల నంద్యాల నియోజకవర్గం తరఫునుంచి ఎమ్మెల్యేగా గెలవడం నంద్యాల ప్రజల అందరి యొక్క సహకారంతో ఎన్ఎండి ఫరూక్ మైనారిటీ న్యాయ శాఖ మంత్రిగా అధికారం చేపట్టడం జరిగినది ఈ సంతోషంలో నూరుల్లా ఖాద్రీ మసీదులో ఒక పండుగల జరుపుకొని అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నూరుల్లా ఖాద్రీ మసీదు పెద్దలు మాట్లాడుతూ.. ఎన్ఎండి ఫిరోజ్ టిడిపి పార్టీ అధికారంలో రావడానికి చాలా కష్టపడ్డారని ఈరోజు ఈ గెలుపు ఫిరోజ్ దే అని భావించి పెద్దలు ఎన్ఎండి ఫిరోజ్ కి సన్మానించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో ఫరూక్ కి టికెట్ రావడం ఎమ్మెల్యేగా గెలవడం అదేవిధంగా మంత్రి కావడం చాలా సంతోషంగా ఉందని నంద్యాలకు ఏఏ హామీలు ఇచ్చామో అవన్నీ అమలు చేస్తామని ప్రజలందరికీ సహకరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మౌలానా రఫీ దిన్ , మౌలానా అబ్దుల్ సలాం , అర్షద్ హుస్సేన్ , మనియార్ ఖలీల్ భాయ్ , జియా భాయ్ , అమీర్ భాయ్ , మెహబూబ అరుణ్ , 6 వార్డు టిడిపి ఇంచార్జ్ పల్లె సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కల్లోలం.. సాయి రెడ్డి గుడ్ బై.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 19:
అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో మొదలైన ఆధిపత్యపోరు ఇప్పుడు బజారుకెక్కుతోందా? ఏడు పదుల వయస్సులో దారుణమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డికి పార్టీలో ఏ ఒక్కరూ ఎందుకని సపోర్ట్‌గా మాట్లాడటం లేదు?పార్టీలో నెంబర్ టూగా వెలుగొందిన రాజ్యసభ ఎంపీ ఇప్పుడు పార్టీలో ఒంటరైపోయారా? జగన్ కూడా ఆయన విషయంలో ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారా? అసలు వైసీపీలో సాయిరెడ్డి ఆధిపత్యానికి గండి కొట్టిందెవరు? ఆ క్రమంలో ఆయన యాక్షన్‌ప్లాన్‌పై జరుగుతున్న ప్రచారం ఏంటి?
వైసీపీ 2014లో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు. తర్వాత అధికారంలోకి వచ్చినప్పుడూ పార్టీలో జగన్ తర్వాత నేనే అన్నట్లు వ్యవహరించారు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి. పవర్‌లో ఉన్నప్పుడు వైసీపీలో వివిధ సందర్భాల్లో విజయసాయికి ప్రాధాన్యత తగ్గుతున్నట్లు కనిపించినా తిరిగి ఆయన పుంజుకున్నారు. అయిత ఎన్నికల్లో ఘోర పరాజయంతో వైసీపీ పరిస్థితే అధ్వాన్నంగా మారితే.. విజయసాయిది మరింత దారుణంగా తయారైనట్లు కనిపిస్తుంది. శాంతి ఎపిసోడ్‌తో మీడియాలో ఆయన పేరు ఫోకస్ అవుతున్నంతగా ఇంతకు ముందు కూడా ఎవరిదీ అవ్వలేదు.
అసలా పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా పార్టీలో అంతర్గత విభేదాలు రచ్చకెక్కుతున్నాయి. ప్రస్తుతం వస్తున్న ఆరోపణలతో పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందంటూ విజయసాయిరెడ్డి అంతటి వాడే రోడ్డెక్కారు. స్ట్రెయిట్‌గా ఎవరి పేరూ ఆయన బయట పెట్టకపోయినా ఆయన టార్గెట్ చేసింది వైసీపీ హయాంలో సకల శాఖల మంత్రిగా, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిగా చక్రం తిప్పిన సజ్జల రామకృష్ణారెడ్డే అంటున్నారు.



వైసీపీలో అత్యంత కీలకంగా.. నెంబరు టూగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు పార్టీలోనూ, విపక్షాల నుంచీ కూడా తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. ఆయనపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తినా సొంత పార్టీ నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ఆయనకు మద్దతుగా బయటకు వచ్చి ఆ ఆరోపణలను ఖండించలేదు. ఒకరకంగా పార్టీ మౌనం విజయసాయిరెడ్డిపై ఆరోపణలను నిజమేనన్న భావన సామాన్య జనంలో కూడా కలిగేలా చేస్తున్నాయి.
ఈ నేపథ్యంలోనే తనపై ఈ ఆరోపణలు రావడం వెనుక ఉంది సొంత పార్టీ నేతలే అని విజయసాయి రెడ్డి మీడియా ముందు వ్యాఖ్యానించారు. దాంతో వైసీపీ లో ఇంటర్నల్ వార్ ఏ స్థాయిలో ఉందో ఫోకస్ అయింది. ఇక్కడ మరో విషయం ఏటంటే తనపై వచ్చిన ఆరోపణలపై విశాఖ వేదికగా విజయసాయిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసినా ఆయన పక్కన పార్టీ నేతలు ఎవరూ కనిపించలేదు. ఆయన పార్టీలో కీలక నేత అయినా విశాఖకు చెందిన వైసీపీ నేతలెవరూ ఆయనకు స్వాగతం పలకలేదు.
దాంతో జగన్ కూడా విజయసాయిరెడ్డి విషయంలో ఏ మాత్రం సానుకూలంగా లేరన్న టాక్ వినిపిస్తుంది. అందుకు కారణం నెల్లూరు లోక్ సభ అభ్యర్థిగా ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన విజయసాయి. అక్కడ విజయం కోసం ఏ మాత్రం ప్రయత్నించలేదని నామినేషన్ దాఖలు చేసిన క్షణం నుంచే తన ఓటమిని అంగీకరించేసినట్లు వ్యవహరించారని పార్టీ శ్రేణుల నుంచే ఆరోపణలు వెల్లువెత్తాయి అదే విషయాన్ని నెల్లూరు వైసీపీ నేతలు జగన్ దృష్టికి కూడా తీసుకువెళ్లారంట.
పార్టీలో జరుగుతున్న గమనించే విజయసాయిరెడ్డి సొంత అజెండాతో ముందుకు వెళ్లే అలోచనలో ఉన్నారంటున్నారు. ఈ నేపథ్యంలోనే విజయసాయి రెడ్డి సొంత చానెల్ ప్రకటన చేశారు. విశాఖలో ఆ విషయం స్పష్టం చేశారు. గతంలో కూడా ఆయన సొంత చానల్ మాట ఎత్తారు కానీ, ఆ తరువాత ఆ విషయంపై ఎప్పుడూ మాట్లాడలేదు. అయితే తాను ప్రారంభించబోయే సొంత చానల్ తాను ఏ పార్టీలో ఉన్నానన్న దాంతో సంబంధం లేకుండా న్యూట్రల్ గా వ్యవహరిస్తుందని చెప్పుకొచ్చారు. న్యూట్రల్‌గా అని ఆయన నొక్కి చెప్పడంతో.. వైసీపీ సొంత మీడియాను టార్గెట్ చేయడమే అంటున్నారు.
ఆ క్రమంలో విజయసాయిరెడ్డికి వైసీపీలో కొనసాగే పరిస్థితి ఉండకపోవచ్చని కూడా అంటున్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఢిల్లీలో బీజేపీ అగ్రనేతలతో తనకున్న పరిచయాలను ఆధారం చేసుకుని కమలం గూటికి చేరడానికి ప్రయత్నాలు ప్రారంభించారన్న చర్చమొదలైంది. వైసీపీ రాజ్యసభ సభ్యుడుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి వంటి వారు ఆయన వెంట నడిచే పరిస్థితి లేదు. దాంతో పార్టీకున్న 11 మంది ఎంపీల్లో మెజార్టీ సభ్యులను కలుపుకుని రాజ్యసభ రాజ్యసభ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసే దిశగా పావులు కదుపుతున్నారంటున్నారు. బీజేపీకి కూడా రాజ్యసభలో బలం అవసరం అవ్వడంతో విజయసాయిరెడ్డి నిజంగా ఆ రూట్లో వెళ్తే ఈజీగానే వర్కౌట్ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది.